
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 28 ఫిబ్రవరి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఎంఎల్‌సిగా 'మేరిగ' ఎన్నిక

ప్రకటించిన రిటర్నింగ్ అధికారి

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక సంస్థల ఎంఎల్‌సిగా మేరిగ మురళీధర్ ఎన్నికైనట్లు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాద్ ప్రకటించారు. సోమవారం కలెక్టరేట్‌లోని జెసి ఛాంబర్‌లో ఎంఎల్‌సిగా మేరిగ మురళీధర్ ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.



మేరిగ మురళి, ఎంఎల్‌సి

ఈ .. చేతితోనే.. పాడె మోయాలా..!

"ఈ చేతితోనే పాలుపట్టాము..ఈ చేతితోనే బువ్వపెట్టాము..ఈ చేతితోనే తలకుపోశాము... ఈ చేతితోనే పాడేమోయాలా.." అంటూ ఆ పల్లె ఎక్కిఎక్కి ఏడ్చింది..ఒక గ్రామంలో ఒకరు చనిపోతే విషాధం. అదే ఆరుగురు యువకులు ఒకేసారి చనిపోతే మహా విషాధం..కుటుంబానికి అండగా ఉన్న యువకుడు, భార్యాబిడ్డలకు పెద్ద దిక్కు, మరో యువకుడు..,కాలేజీలో చదువుతున్న విద్యార్థి, ఒకే గ్రామంలో ఆరుగురు యవకులు మృత్యువాత పడ్డారు. ఆదివారం రాత్రి పొదలకూరు మండలం, తోడేరు గ్రామంలో జరిగిన ఈ విషాదంతో ఆంతా కన్నీరుపెట్టింది. ఎటు చూసిన రోధనలు, ఆక్రందనలు..మాకెవరు దిక్కుంటూ ఆ కుటుంబాలు దిక్కులు పిక్కటిల్లేలా విలపించాయి..



మృత్యువాత తెలిసి విలపిస్తోన్న మహిళ

తోడేరు వెక్కివెక్కి ఏడ్చింది - ఒకే గ్రామంలో ఆరుగురు దుర్మణం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పొదలకూరు మండలం, తోడేరు గ్రామం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్వగ్రామం. పచ్చని పొలాలు, ప్రకృతి అందాలు. అభివృద్ధి చెందిన గ్రామం. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు బయట సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా, చిన్న చిన్న పనులు చేసుకుంటూ, ఉత్సాహంగా సాగే జీవితాలు. ఆదివారం సరదాగా చెరువులోకి వెళ్లిన యువకులు ప్రమాదవశాత్తూ పడవ మునిగిపోయింది. పది మంది యువకులు వెళ్లారు. ఈత వచ్చిన నలుగురు ఆదివారం రాత్రే తిరిగి ఇంటికొచ్చారు. ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. తమ బిడ్డ ఎక్కడికి పోయారోనంటూ రాత్రంతా చెరువు వద్ద తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు, ఆశగా ఎదురుచూశారు. ఈదుకుంటూ వెళ్లి ఎక్కడైనా ప్రాణాలతో ఉన్నారేమో అంటూ ఎదురుచూశారు. రాత్రంతా కళ్లకు వత్తులుపెట్టుకొని చూశారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది రాత్రంతా గాలించారు. చిమ్మచీకటి, ఎటు చూసినా ఆర్తనాధాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అప్పుడే సూర్యుడు బయటకొస్తున్నాడు. మా బిడ్డలు తిరిగి క్షేమంగా వస్తారని అందరూ ఎదురుచూశారు. ఒక్కో యువకుడు విఘత జీవులయ్యారు. పోలీసులు, గజఈతగాళ్లు, కృష్ణపట్నం నుంచి వచ్చిన ఓడలతో గాలింపు చర్యలు చేశారు. ఒక్కో మృత దేహం బయటపడింది. ఒక్కసారిగా అందరిలో నిశ్శబ్ధం. ఏం జరిగిందో, ఏం జరుగుతుందో. తెలియని నిస్సాహాయక స్థితి. ఆరుగురు యువకులు మృతి చెందారనే వార్త తోడేరుతోపాటు, పొదలకూరు మండలం మొత్తం దావానంలా వ్యాపించింది. భారీగా జనం తరలొచ్చి ఈ విషాధ సంఘటన చూసి విస్తుపోయారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్వగ్రామం కావడం, సన్నిహితులు, బంధువులు కావడంతో ఆయన అక్కడే ఉండి అంతా చూసుకున్నారు. ఒక్కో మృత దేహం బయటకొస్తుంటే, ఆ కుటుంబాలు బోరున విలపించాయి. అందరూ ఎదిగి వచ్చిన వారే. 20 నుంచి 30 సంవత్సరాలు , ప్రతి కుటుంబానికీ వారే ఆదరవు. కష్టాలు, కన్నీళ్లు దిగమింగుకొని తమ పిల్లలను ప్రయోజకులు చేసుకున్నారు. చల్లా ప్రశాంత్ తండ్రి చనిపోవడంతో తల్లి కష్టపడి చదివించింది. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. మాకు దిక్కెవరంటూ ఆ కుటుంబ రోధనలు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. పి.బాలాజీ, గీతాంజలీ



మృతదేహాల ముందు విలపిస్తున్న తల్లిదండ్రులు

కాలేజీలో ఇంజినీరింగ్ చదువుతున్నారు. సుబ్బారావు, మల్లీశ్వరి దంపతులకు ఏకైక కుమారుడు. లేక లేక పుట్టిన ఒక్కగానొక్క కొడుకు చనిపోవడంతో వారి ఆవేదన వర్ణనాతీతం. బట్టా రఘు తండ్రి చనిపోయారు. చిన్నపాటి ఉద్యోగం చేస్తున్నారు. అల్లీ శ్రీనాద్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. మన్నూరు కళ్యాణ్ పెళ్లి అయి ఇద్దరు చిన్నపిల్లలు. పి. సురేంద్ర పది చదివి పనిచేసుకుంటున్నారు. తమ బిడ్డలను అల్లారుముద్దుగా పెంచుకొని తమ వృద్ధ్యాపంలో అండగా ఉంటారనుకున్న పిల్లలు తమ కళ్లముందే చనిపోవడంతో ఆ హృదయాలు తల్లిడిల్లిపోయాయి. తోడేరు మొత్తం విషాధం. ప్రతి గుండె బరువెక్కింది. ఆదివారం రాత్రి ఆ గ్రామానికి కాళరాత్రిగా మారింది.



మృతదేహాల ముందు విలపిస్తున్న తల్లిదండ్రులు

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి, కుళాయి, డ్రైను, ఖాళీ స్థలం, వాణిజ్య ప్రకటనల పన్నులతో పాటు ప్రతి ఇంటి నుంచి యూజర్ ఛార్జీలవసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు కమిషనర్ హరిత ఆదేశించారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమిషనర్ సోమవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నగర పాలక సంస్థ ద్వారా అందిస్తున్న వివిధ సేవలను నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. నగర పాలక సంస్థ జారీ చేసే ట్రేడ్ లైసెన్స్ ల ఆవశ్యకతపై వ్యాపార వర్గాలకు అవగాహన పెంచి, నగర వ్యాప్తంగా అన్ని షాపులకు లైసెన్సుల పరిధిలోకి తేవాలని శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో (క్లాప్) భాగంగా ప్రతీ ఇంటినుంచి ప్రణాళికాబద్ధంగా చెత్తను సేకరించాలని, యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దష్టి సారించాలని




సూచించారు. సచివాలయాల వారీగా పన్నుల లక్ష్యాలను నిర్దేశించి, వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. వివిధ యాడ్ ఏజెన్సీల పన్నుల బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు కషి చేయాలన్నారు. వాణిజ్య ప్రకటనల ప్రదర్శనలకు నగర పాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేక.. అవాస్తవాలు ప్రచారం..

ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

రాజకీయంగా తనను ఎదుర్కొనలేక వైసిపి నాయకులు ప్రముఖ పత్రికకల్లో, ఛానల్‌లో, సోషల్ మీడియాను వేదికగా చేసుకొని అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేస్తున్నారని రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వాపోయారు. సోమవారం రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సోషల్ మీడియా, పత్రిక, ఛానల్ ఉందని తనపై పదే..పదే మాట్లాడితే తాను సైతం మాట్లాడాల్సి వస్తుందని, అదే జరిగితే మీరే ఇబ్బంది పడాల్సి వస్తుందంటూ ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఉద్దేశించి ఘటైన వాఖ్యలు చేశారు. డాక్టర్ రాధామాధవి భ సమస్యను పరిష్కరించాలని తన వద్దకు వచ్చారన్నారు. భూ వ్యవహారంలో తాను జోక్యం చేసుకోనని, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిం చామన్నారు. కొన్ని రోజుల అనంతరం డాక్టర్



రాధామాధవి దంపతులకు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నేరుగా సూచించారన్నారు. వేమిరెడ్డి దంపతుల మాటలకు విలువనిచ్చి తాను చెప్పడం వల్లే తన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి డాక్టర్ రాధామాధవి విషయంలో జోక్యం చేసుకున్నారన్నారు. ఈ క్రమంలో పారా శ్రీనివాసులు నాయుడు 4.కోట్ల 70 లక్షలు చెల్లించేందుకు ఒప్పంద పత్రం రాసి ఇచ్చారన్నారు. ఈ విషయం వేమిరెడ్డి దంపతులిద్దరికి తెలుసన్నారు. డాక్టర్ రాధా మాధవికి మేలు చేద్దామనుకుంటే మాకే కీడు ఎదురైందన్నారు. ఇప్పటికైనా ఈ వివాదంలో వి.పి.ఆర్ దంపతులు స్పందిస్తే మంచిదన్నారు. తనకు సోదర సమానురాలైన గజ్జల లక్ష్మీ ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో తనపై ఆరోపణలు చేస్తుందని, అన్నా అంటూ నోరారా పిలిచే ఆమె ఇటువంటి ఆరోపణలు చేయడం ఎంత వరకు న్యాయమో ఆలోచించుకోవాలన్నారు.

గల్లంతైన ఆరుగురు మృతి

మృతుల కుటుంబాలకు మంత్రి 'కాకాణి' పరామర్శ

ప్రజాశక్తి-పొదలకూరు : మండలంలోని తోడేరు గ్రామం కన్నీటి సంద్రమైంది. గ్రామానికి చెందిన పదిమంది యువకులు తోడేరు కొత్త చెరువులో ఆదివారం పడవ బోల్తా పడటంతో, నలుగురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా.. మరో ఆరుగురు గల్లంతైన సంగతి తెలిసిందే. చెరువులో గల్లంతైన వారిని పెద్ద బోటు సాయంతో గాలింపు చర్యలు చేపట్టిన గజ ఈతగాళ్లు తొలుత ఐదు మృతదేహాలను సోమవారం ఉదయం వెలికి తీశారు. ఒక యువకుడి ఆచూకీ కనుక్కోనేందుకు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చింది. 5.30 గంటలకు ఆరవ మతదేహాన్ని వెలికి తీశారు. గల్లంతైన వారు తిరిగి వస్తారని ఆశించిన తల్లిదండ్రుల ఆశలు ఆవిరయ్యాయి. వెలికితీసిన ఆరుగురి మృతదే హాలకు సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. కేరళలో అధికారిక పర్యటనలో ఉన్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి యువకుల గల్లంతు సమాచారం తెలియగానే బయలుదేరి ఆదివారం అర్ధరాత్రికి తోడేరుకు చేరుకున్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు సోమవారం సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఎస్‌పి విజయరావు పర్యవేక్షణలో పొదలకూరు సిఐ సంగమేశ్వర రావు, ఎస్‌ఐ కరీముల్లాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.



మృతదేహాలకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

గోడౌన్ల నిర్మాణాలపై సమీక్ష

నెల్లూరు :వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా జిల్లాకు మంజూరైన బహుళార్ధ సౌకర్యాల కేంద్రాల (గోడౌన్ల) నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బహుళార్ధ సౌకర్యాల కేంద్రాల నిర్మాణాలపై ఆయన సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం నిర్వహించారు. అధికారులనుద్ధేశించి కలెక్టర్ మాట్లాడుతూ గోదాముల నిర్మాణాల పురోగతి, నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లాకు 48 గోదాములు మంజూరు కాగా ఇప్పటి వరకు 33 గోదాములకు సంబంధించిన నిర్మాణ పనులు పూర్తి అయ్యాయన్నారు.డిసిఒ తిరుపాల్ రెడ్డి , నాబార్డ్ డిడిఎం రవి సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, డిఈ ఏవీఎస్ నారాయణరావు ఉన్నారు.

రక్తదాతలకు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : గత నెల 18వ తేదీన స్వర్గీయ ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో కందుకూరులో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 250 మందికి పైగా టిడిపి కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు హాజరై రక్తదానం చేశారు. ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. రక్తదాతలను అభినందిస్తూ, కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం వారికి సర్టిఫికెట్లను అందజేశారు. మహిళా కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు.

వైభవంగా పుష్ప యాగం

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని పెద్ద బజారులో ఉన్న కోదండ రామాలయంలో శ్రీ సరస్వతి దేవికి పుష్పయాగం సోమవారం వైభవంగా జరిగింది. సరస్వతి అమ్మవారి 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామత అభిషేకం, వివిధ రకాల హోమాలు నీలిశెట్టి వెంకట సుబ్బారావు దంపతులు నిర్వహించారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరులోని శ్రీ సంస్కతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం మోటివేషన్ కార్యక్రమం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ బిహేవియరల్, స్కిల్ కోచ్, కెరియర్ కౌన్సిల్ అయిన సంద్ర సుధీర్ నిర్వహించారు. 6 తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. విద్యార్థులకు సంభందిం చిన ఒత్తిడికి, క్రమశిక్షణ, చదువుకు సంబంధించిన విషయాలను వారు వివరించారు. స్కూల్ చైర్మన్ కొంకా చంద్రశేఖర రావు, ప్రిన్సిపాల్ మన్నెం యల్లయ్య నాయుడు ఆకడమిక్ డీన్ టి మల్లికార్జునరావు, ఎఒ రాజేష్ పాల్గొన్నారు.




పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి



తోటపల్లి గూడూరులో..

తోటపల్లిగూడూరు : సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం పిడిఎఫ్ పట్టభద్రులు అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి బాబురెడ్డిలను గెలిపించాలని కోరుతూ మండలంలో విస్తత ప్రచారం నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు (సిఐటియు) మారుబోయిన రాజా, సిపిఎం ఇస్కపాలెం గ్రామ శాఖ ప్రతినిధి బండి శౌరి తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో ప్రచారం చేశారు.

ఉలవపాడు : ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డికి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ ఆత్మకూరులో జరుగుతున్న అంగన్‌వాడీల కరేడు



కందుకూరులో..


సెక్టార్ మీటింగ్‌లో సిఐటియు నెల్లూరు జిల్లా నాయకులు జివిబి కుమార్ కోరారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి. సతీష్, ఉలవపాడు మండల కార్యదర్శి జి.నాగేంద్ర రావు, సిఐటియు మండల అధ్యక్షులు వాకా లతారెడ్డి ఉన్నారు.

కందుకూరు : తూర్పు రాయల సీమ పట్టభద్రుల నియోజక వర్గం నుంచి పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గం అభ్యర్థిగా బాబు రెడ్డిని గెలిపించాలని కందుకూరులోని సాయి నగర్ ,కోవూరు రోడ్డు ,కష్ణ నగర్, ఎర్రగుంట పాలెంలో సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులైన వెంకటేశ్వరరెడ్డి, బాబురెడ్డిలను గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు కోరారు. పిజె విలియం, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎం రమేశ్, ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నెల్లూరు :ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వరరెడ్డి పి.బాబురెడ్డిల గెలుపును కాంక్షిస్తూ ప్రజాసంఘాలు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నాయి. సోమవారం టిపి గూడూరు మండలం పరిధిలో విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. టిపి గూడూరు మండలం లోనీ ప్రచారం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బండి శౌరి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. మూలాపేట ప్రాంతంలో కరపత్రాలు పంపిణీ చేశారు. 26వ డివిజన్ జ్యోతి నగర్ ప్రాంతంలో ప్రచారం చేశారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, డివిజన్ శాఖ కార్యదర్శి కాలేషా, పులిమి నరసింహారెడ్డి, డి.శ్రీనివాస్ బాబు, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు. డ్రైవర్స్ కాలనీ ప్రాంతంలో పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థుల గెలుపును ఆకాంక్షిస్తూ సిపిఎం కార్యకర్తలు ప్రచారం చేశారు. రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్,శాఖ కార్యదర్శి కాలేషా,పులిమి నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, ఆదిశేషయ్య,నాని పాల్గొన్నారు. జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరంతరం ప్రజల,ఉద్యోగులు సమస్యలపై పోరాడే నాయకులు పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరుతూ శోధన్‌నగర్‌లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఆటో కార్మిక సంఘం కార్యదర్శి సుధాకర్ (రూరల్ ఆటో శాఖ) కార్యదర్శి టి, వెంకీ ఆర్‌టిసి స్టాండ్ సభ్యులు సుధ,ప్రసాద్,శేఖర్ పాల్గున్నారు. 11వ డివిజన్‌నూ ప్రచారం చేశారు.



ఉలవపాడులో..



నెల్లూరులో..

తోడేరు ఘటనపై కలెక్టర్ విచారం

ప్రజాశక్తి-నెల్లూరు

పొదలకూరు మండం, రత్నగిరి చెరువులో ఆదివారం సాయంత్రం జరిగిన బోటు ప్రమాద ఘటన ప్రదేశాన్ని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా చేపడుతున్న ప్రత్యేక గాలింపు చర్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎస్.పి సి.హెచ్ విజయ రావులతో కలిసి సమీక్షించారు.



ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు : మార్చి 13న శాసనమండలికి జరిగే ఎన్నికలకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు సజావుగా పూర్తి చేసినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్‌బాబు పేర్కొన్నారు. శాసనమండలి ద్వైవార్షిక ఎన్నికలకు ఓటర్లు గా నమోదు చేసుకున్న పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని విఆర్ పిజి కాలేజీలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. నుడా విసి బాపిరెడ్డి, డి ఆర్ డి ఎ పిడి సాంబశివ రెడ్డి, ఆత్మకూరు ఆర్ డి ఓ కరుణకుమారి, ఎ పి యం ఐ పి పిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. నెల్లూరు , చిత్తూరు, ప్రకాశం పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గానికి నిర్వహిస్తున్న ఎంఎల్‌సి ఎన్నికల విధులకు హాజరు కానున్నప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు సిబ్బంది విధిగా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు.



ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు : యువత అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యంగా ఆరోగ్యం మీద అవగాహన కలిగి ఉండాలని, ప్రతి రోజు వ్యాయామం చేయాలని జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి అన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలను సోమవారం నగరంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఎ.మహేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవకాశాలను సద్విని చేసుకోవాలని క్రీడలలో గెలుపోటము సహజమని ఓటమి నుండి గెలుపును నేర్చుకోవాలని తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా సివిల్ సప్లై అదనపు కలెక్టర్ సుధాకర్ ,జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి, సెట్నల్ సీఈవో పుల్లయ్య, చీఫ్ కోచ్ యతి రాజు, కోకో జిల్లా అధ్యక్షుడు గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

ఉలవపాడు :ఉలవపాడు మండల కేంద్రంలో ఉనన శ్రీసాయి హై స్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు కె. జాలి రెడ్డి పాల్గొన్నారు. తన చిన్ననాటి ఎన్నో విషయాలను గుర్తు తెచ్చుకొని విద్యార్థులతో పంచుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కెవి శేషమ్మ మాట్లాడుతూ తమ సంస్థ విజయ వంతంగా 2012 నుంచి 2023 వరకూ విజయవంతంగా నడిచిందన్నారు. 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నందుకు ఎంతో సంతోషిస్తున్నామన్నారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక ఆజాద్ సెంటర్‌లో చంద్రశేఖర్ ఆజాద్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని ఇన్సాఫ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ మాట్లాడుతూ నేటి యువత చంద్రశేఖర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైసిపి కార్పొరేటర్లు వేలూరు మహేష్, రామకష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ అతి చిన్న వయసులో మన దేశం కోసం ప్రాణ త్యాగం చేశారన్నారు. రైతు సంఘం జిల్లా కన్వీనర్ షానవ్వాజ్, ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, నవనిర్మాణ సేన నాయకులు కుమార్, వైసిపి నాయకులు జయకష్ణ, రఫీ పాల్గొన్నారు.



ఎంఎల్‌సి అభ్యర్థి విజయానికి కృషి

పొదలకూరు : మార్చిలో జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి పట్టభద్రుల అభ్యర్థి కంచర్లశ్రీకాంత్‌ను గెలిపించాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక బోగోలు క్రిష్ణారెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల, అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత రత్నగిరి చెరువులో జరిగిన బోటు ప్రమాదం పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాప సభ ఏర్పాటు చేసి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సోమిరెడ్డి మాట్లాడారు. టిడిపి సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు దివి శివరామ్, మురళీధర్, రాధా కష్ణయ్య, తలచీరు చిన్న మస్తాన్, బొద్దులూరు మల్లి కార్జున నాయుడు, షేక్ జమీర్, భాస్కర్ రెడ్డి, మొగుళ్లూరు భాస్కర్ రెడ్డి, బక్కయ్య నాయుడు, మస్తానమ్మ, ఎ సుగుణ, అరుణమ్మ పాల్గొన్నారు.

నెల్లూరు : ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ గెలిపించుకోవాలని మాజీ సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సిటీ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై రూరల్ మరియు నగర నియోజకవర్గాల నేతలతో వేర్వేరు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సోమిరెడ్డి, అజీజ్, కోటంరెడ్డి మాట్లాడారు. అభ్యర్థి శ్రీకాంత్, పరిశీలకులు, గుంటుపల్లి నాగేశ్వర రావు, పెందుర్తి మాజీ ఎంఎల్‌ఎ వెంకటేష్, దామచర్ల సత్య, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తాళ్ళపాక అనురాధ, పనబాక భూలక్ష్మి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

తోటపల్లిగూడూరు :రైతుల సంక్షేమమే ఈకెవైసి, ఈ-క్రాప్ ముఖ్య ఉద్ధేశ్యమని ఇందు కూరుపేట డివిజన్ వ్యవసాయ శాఖ ఎడి ఎ రాజ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలం లోని నరుకూరు గ్రామంలోని ఎడిఎ రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. వ్యవసాయ సహాయకులు ఎస్. నిరీష ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో పాల్గొన్నారు. రాజ్ కుమార్ మాట్లాడారు.



చంద్రశేఖర్‌అజాద్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆరు మండలాలకు సంబంధించిన గ్రిగ్ మెమోరియల్ కోరిమెర్లలో జరిగిన టోర్నమెంట్‌లో జిల్లాప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల అనుమసముద్రం పేట విద్యార్థిని విద్యార్థులు త్రో బాల్ సీనియర్ బాలురు, ఖోఖో సీనియర్ బాలురు, బాలికలు, హ్యాండ్‌బాల్‌లో సీనియర్ బాలురు, బాలికలు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఛాంపియన్ షిప్ సాధించడానికి కారకులైన టి వి సురేష్ వ్యాయామ ఉపాధ్యాయుల వారిని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. షీల్డ్‌లను, మెరిట్ సర్టిఫికెట్లు, మెడల్స్ సాధించిన విద్యార్థులకు ప్రదానోపధ్యాయులు సయ్యద్ అబ్దుల్ హమీద్, ఇన్‌ఛార్జి సుధాకర్ రావు, హరికృష్ణ, అబ్దుల్ షరీఫ్, ఎమ్‌డీ యేజాస్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డు

ప్రజాశక్తి-ఉదయగిరి

జరుగుతున్న ప్రమా దాల నివారణకు వస్తున్న వేసవికాలం దృష్ట్యా జిల్లా ఎస్‌పి విజయరావు ఆదేశాల మేరకు రిజర్వాయర్‌లో యువత విద్యార్థులు ఈత కొట్టడం నిషేధిస్తూ హెచ్చరిక బోర్డులను సిఐ గిరిబాబు, ఎస్‌ఐ ఎన్.ప్రభాకర్ ఏర్పాటు చేశారు. సోమవారం మండల పరిధిలోని గండిపాళెం రిజర్వాయర్ ప్రాంతంలో పోలీస్ నిషేధిత హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ గిరిబాబు మాట్లాడుతూ ఈ రిజర్వాయర్లో లోతు ఎక్కువగా ఉన్నందున ఈతకు దిగుట ప్రమాదకరంమని అందుకు ఈతను నిషేధించినట్లు తెలిపారు. రానున్న వేసవి కాలంలో విద్యార్థులకు సెలవుల రానున్నాయని గ్రామ చుట్టుపక్కల ఉన్న యువత ప్రాణాంతకరంగా ఉన్న రిజర్వాయర్‌లో ఈత కోసం దిగరాదన్నారు. ఎవ్వరైన రిజర్వాయర్ లోనికి దిగినచో పోలీస్ వారు తీసుకొనే చర్యలకు బాధ్యులు కాగలరని హెచ్చరించారు. అనంతరం సిబ్బంది గ్రామస్తులకు జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా హెచ్చరిక నిబంధనలను ఉల్లంఘిస్తే 9440700001, 9440700002 ఈ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

సాఫ్ట్‌వేర్ కోర్సులపై అవగాహన

ప్రజాశక్తి - కావలి

పరిశ్రమల అవసరాలకనుగుణంగా విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, రాష్ట్రంలోని విద్యార్థులందరికీ "లింక్డ్ ఇన్" సంస్థ వారు విద్యార్థులకు నూతన కోర్సులు, సాఫ్ట్‌వేర్‌లు, పారిశ్రామిక శిక్షణ కల్పించే అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. వెయ్యి మందికిపైగా విద్యార్థులకు ఆన్‌లైన్ విధానంలో జెఎన్‌టియు అనంతపురం విశ్వ విద్యాలయం పర్యవేక్షణలో యూనివర్శిటీ ఎల్‌ఎమ్‌ఎస్ కో-ఆర్డినేటర్ రాజగోపాల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ దత్తాత్రేయశర్మ, డాక్టర్ సురేష్‌బాబులు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో బీటెక్‌లో బోధించే సబ్జెక్టులతోడు ప్రభుత్వం ఉచితంగా బోధించే ఈ కోర్సుల ద్వారా తమ భవిష్యత్తుని మరింత బాగా నిర్మించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. రాబోయేరోజుల్లో విద్యార్థులు మరింత మంచిప్యాకేజీలలో ఉద్యోగాలు పొందే అవకాశాలు మెరుగవుతాయన్నారు.

ఉదయగిరిలో తమిళనాడు పోలీసులు



ప్రజాశక్తి-ఉదయగిరి

బాలిక ప్రేమ పేరున వేధింపుల కేసుపై ఉదయగిరి సిఐ గిరిబాబును తమిళనాడు పోలీసులు కలిశారు. సోమవారం స్థానిక సిఐ గిరిబాబుని తమిళనాడు పోలీసులు ఉదయగిరి వాసి మధు కిరణ్ ఆచూకీ కోసం కలిశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఏడాది క్రితం ఓ బాలికను ప్రేమిస్తున్నానని ఆ వ్యక్తి ఉదయగిరిలో ఉన్నట్లు సమాచారంతో ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అతనిపై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేశారని ఈ విషయంపై తమిళనాడు పోలీసులు సమావేశం అయ్యారని విలేకరుల త్వరలో నిందితుడిని తమిళనాడు పోలీసులు అప్పజెప్తామని సిఐ గిరిబాబు తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ [illegible], కోవూరు పరిశీలకు సుధీర్ బాబు, ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ హుండీ ఆదాయం లెక్కింపులో 17,63,771 రూపాయలు భక్తులు వెంకటేశ్వర స్వామి వారికి విరాళాలుగా ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల కమిటీ సభ్యులు ఓట్టరు మాలాద్రి, అరవ తులసీరామ్, ఆలయ సిబ్బంది చంద్రమౌళి, ప్రభాకర్, బ్యాంకు విశ్రాంతి ఉద్యోగులు, భక్తులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం


కావలిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ముసునూరులో కమ్మపాలెం, మహాలక్ష్మి గుడి, ప్రాంతంలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు సోమవారం ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం కార్మికులు ప్రజలు, ఉద్యోగులు, రైతుల తరుపున మాట్లాడేందుకు పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న పట్టభద్రుల ఎంఎల్‌సి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని కొనసాగించారు. ఈ ప్రచారంలో ప్రజాసంఘాల నాయకులు పసుపులేటి పెంచలయ్య, జి.మధుసూదన్ రావు, ఒజిలీ రమేష్, ఒంగోలు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మేధావులు, విద్యావంతులు డబ్బుకు లొంగరు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శాసనమండలి ఎన్నికలలో పోటీచేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులు మేధావులు, విద్యావంతులు అని వారు డబ్బుకు లొంగరని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. తూర్పు రాయలసీమ (చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం) శాసనమండలి ఎన్నికలలో పోటీ చేస్తున్న పట్టభద్రుల ఎంఎల్‌సి మీగడ వెంకటేశ్వర్లు రెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబు రెడ్డిలను గెలిపించాలని ఆత్మకూరు పట్టణంలోని మెయిన్ బజార్ బి.ఎస్.ఆర్. సెంటర్ ప్రాంతాలలో ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యుదయ వాదులుగా ఉన్న ప్రగతి మార్గాన్ని నడిపిస్తున్న గతంలో విఠపు బాలసుబ్రమణ్యం, వై శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు పోటీ చేసి గెలిచినట్లు తెలిపారు. ఇప్పుడు ఆ స్థానంలోకి ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి బరిలో ఉన్నారు. వీరిని మంచి మెజార్టీతో గెలిపించుకుంటే ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన శాసనమండలలో పోరాడతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ డబ్బుకు లొంగకుండా ఓట్లు వేయాలని ఓట్లను అభ్యర్థించారు. ప్రపంచవ్యాప్తంగా దేశంలో గానీ రాష్ట్రంలో గానీ విద్య, వైద్యం ఖరీదు అయిపోతున్నాయని తెలిపారు. సామాన్య మానవుడికి అందుబాటులో లేదని, ఈ రెండింటిని సామాన్య మానవుడికి అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజాబడిని కాపాడుకుందామని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునేలా అభ్యుదయవాదులను గెలిపించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు షేక్ సంధాని, ఆళ్ల హజరత్తయ్య, విశ్రాంతి డైట్ లెక్చరర్ సుధాకర్ పాల్గొన్నారు.


ఆత్మకూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఆత్మీయ సమ్మేళనం విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని మండల కన్వీనర్ అక్కి భాస్కర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉదయగిరి, సీతారాం పురం, దుత్తలూరు, వరికుంటపాడు మండలాలకు సంబంధించిన వైసిపి ఆత్మీయ సమావేశం మంగళవారం ఉదయం 9 గంటలకు స్థానిక షాధీ మంజిల్‌లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి, వైసిపి పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి పాల్గొంటారాన్నారు. సమావేశంలో జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సొసైటీ చైర్మన్లు, జెఎసి కన్వీనర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు సభ్యులు, సచివాలయ కన్వీనర్లు వైసిపి అన్ని విభాగాల ప్రతినిధులు గ్రాడ్యుయేట్లు, సీనియర్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.


మ్యాజిక్ చేస్తున్న మెజీషియన్

జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాజిక్ అండ్ మ్యూజిక్ కార్యక్రమాన్ని మెజీషియన్ చైతన్య నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పోలయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న మూఢనమ్మకాలను, కూల్ డ్రింక్స్‌పై అపోహలను, సమాజంలోని అసాంఘిక చర్యలను తొలగించేందుకు ప్రతేడాది మండలంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు సైన్స్‌పై అవగాహన కలిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ చెన్నకేశవులు, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అల్పాహారం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని రేవూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం కార్యక్రమాన్ని సోమవారం ఎంఇఒ ఎం.బాలకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా తరగతుల్లో భాగంగా సాయంత్రం వేళ స్నాక్స్ కావాలని ఎంఇఒ జెడ్‌పిటిసి రాపూరు వెంకటసుబ్బారెడ్డిని అడిగారు. వెంటనే స్పందించిన ఆయన 8 ప్రభుత్వ పాఠశాలలో 293 మంది విద్యార్థులకు 2022-23 విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు సోమవారం నుండి మార్చి ఆఖరి వరకు విద్యార్థులకు స్నాక్స్ అందజేయనున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన పైథాన్ వర్క్‌షాప్

ప్రజాశక్తి కోవూరు

జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అండ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎపి ఎస్‌ఎస్‌డిసి సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరిగిన వర్క్ షాప్ అన్ పైథాన్ ప్రోగ్రాం సోమవారంతో ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె సందీప్ కుమార్ ప్రకటనలో తెలిపారు. పైథాన్ ప్రోగ్రాంపై ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం విద్యార్థులకు సమగ్రమైన అవగాహన కలిగించే ప్రధాన లక్ష్యంతో ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. శిక్షకుడు రవికుమార్ ఐఐసిసి విభాగధిపతి డాక్టర్ పి.చక్రపాణి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎల్.ఎన్‌వీఎల్‌ఎన్ కుమార్, వివిధ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని కొత్తూరు మహిళ బ్యాంకులో జరిగిన ఆర్థిక అవకతవకలపై జరిగే విచారణ ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా సమగ్రంగా విచారణ జరిపి నివేదికను కలెక్టర్ అందజేయాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం నేతల ఆధ్వర్యంలో మహిళా బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా బ్యాంక్లో విచారణ సమగ్రంగా జరిపి పేద మహిళలకు న్యాయం చేయాలన్నారు. పేదలకు సంబంధించిన ఆర్థిక విషయంలో ఎటువంటి రాజకీయ కుట్రలు చేయొద్దంటూ నిరసన చేపట్టారు. ప్రధానమైన నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతి సొమ్మును రాబట్టి బాధితులకు అందజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సమగ్ర విచారణ జరిపి అన్యాయం జరిగిన మహిళలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, యువజన నాయకులు చీమకుర్తి శ్రీనివాసులు రెడ్డి, బండ్ల నారాయణ, శరత్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు, సిపిఎం నాయకులు

టైలర్స్ డేను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-కావలి

కావలిలో టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో భాగంగా టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే "టైలర్స్ డే"ను ప్రతిఒక్క టైలర్ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా టైలర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం రైల్వే స్టేషన్ రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో కమిటీ ప్రతినిధులు గౌరవ అధ్యక్షులు పి.పెంచలయ్య ప్రెసిడెంట్ రమేష్, సెక్రటరీ రహీమాన్, ట్రెజరర్ వేణు, మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రెడీమేడ్ రంగం ప్రవేశంతో టైలర్ల రంగం తీవ్రంగా దెబ్బతిందన్నారు. ఈ రంగాన్ని బతికించుకొనేందుకు ప్రభుత్వం ఆదుకొనే చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి టైలర్ కుటుంబానికి ఆర్థికంగా రుణ సదుపాయం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే టైలర్ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఇందులో కొంత బడ్జెట్ కేటాయించి ఆదుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. యూనియన్ సభ్యుల ఐకమత్యంతో గత29 పర్యాయాలు "టైలర్స్ డే"ను పురస్కరించుకొని వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. అలాగే ఈ ఏడాది 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ విచ్చేసి, తమ సమస్యలను ప్రస్తావించుకొని అందుకు తగిన పరిష్కార మార్గం కనుగొనాలని భావించి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం అర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం వద్ద నుండి బయల్దేరి ఒంగోలు బస్టాండ్‌సెంటర్‌లోని ఎ.వి.ఎస్ కళ్యాణ మంటపం వరకు బారీ ఉరేగింపుగా వెళ్లి మండపంలో సభ నిర్వహిస్తామన్నారు. భవిష్యత్‌లో ఎలా ముందుకు వెళ్లాలనేది సమిష్టిగా నిర్ణయం తీసుకొంటామని తెలిపారు. కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు మాగుంట పార్వతమ్మ, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు, బిజెపి నాయకులు పసుపులేటి సుధాకర్, జనసేనకి చెందిన ఆళహరి సుధాకర్, అధికారులు, వివిధ పార్టీ నాయకులు టైలర్లు, శ్రేయోభిలాషులు పాల్గొంటారని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్, అల్తాఫ్, మాల్యాద్రి, దుర్గ, శేషమ్మ పాల్గొన్నారు.



'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి మండలంలోని పెదపట్టపుపాలెం, చెన్నాయిపాలెం గ్రామ పంచాయతీలలో "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమం సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు, సర్పంచ్, ఎంపిటిసిల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కావలి ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, రాష్ట్ర గౌడ సంఘ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ తుళ్లూరు శ్రీనివాసులు, జెసిఎస్ కన్వీనర్ నాగనగారు శ్రీనివాసులు, కందుల శ్రీను, కోమరి రాజు, వాయాల తిరుపతి, చిమ్మిలి శ్రీహరి నాయుడు, జరుగుమల్లి పెద రాయుడు, చీకుర్తి కోటయ్య, ఓగిరాల సుధాకర్, నాయుడు వెంకటస్వామి, కొమరి శ్రీను, చలపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కావలి ఎఎంసి చైర్మన్ సన్ని బోయిన ప్రసాద్ యాదవ్, ఇతర నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందించాల్సిన బాధ్యత సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులపై ఉందన్నారు. రేపు రాబోయే 2024 ఎన్నికల్లో మన కావలిలో ప్రతాప్‌కుమార్ రెడ్డిని ఎంఎల్‌ఎగా వైఎస్.జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు.



కలుపు నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కొడవలూరు

కలుపు నివారణపై రైతుల్లో అవగాహన అవసరమని ఎఐఆర్‌సి (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్) హైదరాబాద్ ముఖ్య శాస్త్రవేత్త బి.శ్రీదేవి సూచించారు. మండలంలోని గండవరంలో వెదజల్లే పద్ధతిలో నార్లు పోసి సాగు చేస్తున్న వరి పంటను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి వరి పంటలో కలుపు నివారించ లేక పోవడాన్ని గుర్తించి పలు సూచనలు చేశారు. విత్తనం వెదజల్లే పద్ధతిలో కలుపు సమస్య అధికంగా ఉంటుందన్నారు. పంట దశలను అనుసరించి కలుపు మందులు వాడడం ద్వారా కలుపు నివారించుకోవచ్చున్నారు. ఏ దశలో ఏ రకం కలుపు నివారణ మందు వాడాలో రైతుల్లో అవగాహన లేకపోవడం వల్లే కలుపునివారించు కోలేకపోతున్నారని చెప్పారు. వివిధ రకాల కలుపు నివారణ మందులను కలిపి ఒకే సారి వినియోగిస్తున్నందున కలుపు నివారణ సాధ్యం కావడం లేదన్నారు. వెదజల్లే పద్ధతిలో విత్తనం చల్లిన వారం లోపే అంటే కలుపు రాక ముందే కలుపు నివారణ మందు విధిగా సే చేయాలని చెప్పారు. ఆమెవెంట నెల్లూరు ఎఆర్‌ఎస్ ముఖ్య శాస్త్రవేత్త యూ.వినీత, డిఆర్‌సి ఎడిఎ సి.మారుతీదేవి. కోవూరు ఎడిఎ డి.సుజాత, ఎఒ సిహెచ్‌ఎస్ లక్ష్మి, విఎఎ కవిత, శ్రావణ్, రైతులు సి.బాబులురెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బి.శ్రీదేవి



నలందలో 'లాంగ్వేజీ క్లబ్'

ప్రజాశక్తి - కావలి

స్థానిక గాయత్రినగర్‌లోని నలంద ఇంగ్లీషుమీడియం హైస్కూల్లో ప్రైమరీ, ప్రీప్రైమరీ విద్యార్థులకు "లాంగ్వేజీ క్లబ్" కానర్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషలలో రైమ్స్, స్టోరీలు, రోల్‌ప్లేని వివిధ వేషధారణలలో తల్లిదండ్రుల ముందు ఎంతో ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు ఎమ్‌డి మజహర్ మాట్లాడుతూ అతి చిన్నవయసులో పిల్లలు ఎటువంటి భయం లేకుండా, అందరి ముందు తమ ప్రతిభా పాఠవాలు ప్రదర్శించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. నలంద డైరక్టర్లు ఎమ్‌డి. వశీం, ఎమ్‌డి.ఫహీంలు మాట్లాడుతూ పిల్లలో ఉండే భయాన్ని పోగొట్టి, వారిలో ఉండే నైపుణ్యాలను వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు ఇంకెన్నో జరుపుతామన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నాగజ్యోష్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లారీ బోల్తా

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

లారీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండలంలోని డేవిస్‌పేట వంతెనపై సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ముత్తుకూరు నుండి నెల్లూరు వైపు వెళుతున్న ధాన్యం లోడు లారీ డేవిస్‌పేట వంతెనపై రాగానే బరువుని మోయలేని నామమాత్రపు వంతెన ఒకసారిగా ఒకవైపు కుప్పకూరడంతో లారీ అదుపుతప్పి కాలువలో పడిపోయింది. దీంతో ప్రమాద స్థలానికి చేరుకున్న ఎస్ఐ వాసు క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఎవరికీ ప్రమాదం జరగలేదని వెల్లడించారు. ఇకనైనా వంతెనను పటిష్టంగా నిర్మించాలని వాహనదారులు డిమాండ్ చేశారు.

టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

తూర్పు, రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్ చౌదరికి ఓటు వేయాలని సోమవారం నాయకులు జగన్నాథరావు పేటలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మల చంద్రారెడ్డి, కేతా విజయ్ భాస్కర్ రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పయ్యావుల మారుతి నాయుడు, వెంకటయ్య, వెంకట సుబ్బయ్య, రమణయ్య, ఖాజా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో విదేశీ యాత్రికులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



టూరిస్టులుగా ఇండియాను చూసేందుకు పర్యటనలో సైకిళ్లపై ప్రయాణిస్తూ ఫిన్లాండ్ దేశానికి చెందిన ఇద్దరు విదేశీయులు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరుకు చేరుకున్నారు. ముంబై నుండి సైకిల్‌పై బయల్దేరి తమ ప్రయాణ క్రమంలో సోమవారం ఆత్మకూరుకు వచ్చినట్లు వారు తెలిపారు. ఫిన్లాండ్ దేశానికి చెందిన సలోన్, ఫిట్రో అనే ఇద్దరు తండ్రీ కుమారులు. ఆత్మకూరులో రాత్రి బస చేసి తిరుగు ప్రయాణంలో తమ భారతదేశయాత్ర గురించి వారు మాట్లాడారు. గతంలో తాము నాలుగు దేశాలలో సుమారు 40 వేల కిలోమీటర్లు తాము ఇలాగే సైకిల్‌పై టూరిస్టులుగా ప్రయాణం చేసినట్లు తెలిపారు. ఇదే క్రమంలో రెండు నెలల క్రితం భారతదేశానికి వచ్చిన తాము ముంబై నుండి ఈ సైకిల్‌పై ప్రయాణం చేస్తూ దేశంలో ఉన్న పలు ప్రాంతాలను తిలకిస్తూ ప్రయాణించినట్లు తెలిపారు. తాము ఇండియాలో ఇక్కడ ప్రాంతాన్ని సందర్శించేందుకు తమవెంట తెచ్చుకున్న సైకిళ్లపై యాత్రను కొనసాగిస్తూ ఉన్నామన్నారు. తాము ప్రయాణించే ప్రాంతాలలో చూడవలసిన యాత్ర స్థలాలను సందర్శించి అనంతరం మార్చి 16వ తేదీన తిరిగి తమ దేశానికి వెళుతున్నట్టు వారు తెలిపారు. విదేశీయులైన వీరిద్దరూ ఆత్మకూరుకు చేరుకోవడంతో స్థానికంగా చాలామంది వీరిని చూసేందుకు చుట్టుముట్టి వీరితో సెల్ఫీ పోటోలు దిగారు. రోజు 60 లేక 70 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ రాత్రి వేళలో బసచేస్తూ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఇండియాలో 52 రోజులలో 2500 కిలోమీటర్లు ప్రస్తుతం ప్రయాణించినట్లు తెలిపారు. ఆత్మకూరు నుండి నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ కడప జిల్లా బద్వేల్‌కు వెళ్లారు.